Telugu **తెలుగు تلغو**

## హజ్ మరియు ఉమ్రహ్ ఆచరణలు - క్లుప్తంగా

| | | |
|---|---|---|
| మక్కా చేరిన తరువాత | - | ఉమ్రహ్ (తవాఫ్ అల్ ఖుదూమ్) |
| దుల్ హిజ్జహ్ 8వ తేదీ | - | ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించడం |
| | | మీనాలో బస చేయటం |
| దుల్ హిజ్జహ్ 9వ తేదీ | - | అరఫహ్ మైదానంలో నిలబడటం |
| | | ముజ్దలిఫహ్ లో రాత్రి గడపటం |
| దుల్ హిజ్జహ్ 10 వ తేదీ | - | జమరాత్ పై రాళ్ళు విసరటం |
| | | ఖుర్బానీ చేయటం |
| | | తల వెంట్రుకలు తీయటం |
| | | తవాఫ్ అల్ ఇఫాదహ్ |
| 11, 12, (13వ దుల్ హజ్జహ్[12]) | - | రమ్మీ కొరకు మీనాలో ఆగటం |
| మక్కా విడిచిపెట్టేటప్పుడు | - | తవాఫ్ అల్ విదా |

← మక్కా (కఅబహ్) (4-5 కి.మీ. = 2.5-3.1మైళ్ళు) మీనా→

← **మీనా** (3 **కి.మీ.** = 1.8 **మైళ్ళు**) ముజ్దలిఫహ్ →

←ముజ్దలిఫహ్ (8-9 కి.మీ.= 5-5 మైళ్ళు) అరఫహ్→

❸❷❶←జమరాత్ (6-7 కి.మీ. = 3.7-4 మైళ్ళు) ముజ్దలిఫహ్ →

← మక్కా (కఅబహ్) (22.4 కి.మీ. = 14 మైళ్ళు) అరఫహ్ →

### ఉమ్రహ్ (తవాఫ్ అల్ ఖుదూమ్)

మీ దారిలో వచ్చే మీఖాత్ వద్దకు వెళ్ళాలి. ఇహ్రాం దుస్తులు ధరించిన తర్వాత ఇలా ఉచ్ఛరించాలి –

لَبَّيْكَ اللَّهُمَّ بِعُمْرَة

**లబ్బైక అల్లాహుమ్మ బి ఉమ్రహ్**

**(నీ పిలుపుకు స్పందిస్తూ) ఉమ్రహ్ కొరకు వచ్చాను ప్రభూ!**

ఒకవేళ ఏవైనా అవాంతరాల వలన ఉమ్రహ్ పూర్తి చేయలేక పోవచ్చనే భయం ఉంటే ఇలా ఉచ్ఛరించాలి –

اللَّهُمَّ مَحِلِّي حَيْثُ حَبَسْتَنِي

**అల్లాహుమ్మ మహిల్లీ హైథు హబస్తనీ**

**ఓ అల్లాహ్, [ఒకవేళ ఏదైనా ఆటంకం వలన నేను ఆపివేయ బడితే, నిశ్చయంగా] నీవు ఆపి వేసిన స్థానమే నా స్థానము.**

ఆ తర్వాత బిగ్గరా ఇలా తల్బియా పఠించాలి –

لَبَّيْكَ اللَّهُمَّ لَبَّيْك، لَبَّيْكَ لاَ شَرِيْكَ لَكَ لَبَّيْك،
إِنَّ الْحَمْدَ وَ النِّعْمَةَ لَكَ وَ الْمُلْكُ لاَ شَرِيْكَ لَك

"లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక్ లా షరీక లక లబ్బైక్, ఇన్నల్ హమ్ ద, వన్నఅమత, లక వల్ ముల్క్, లా షరీక లక్."

**హాజరయ్యాను ప్రభూ, (నీ పిలుపుకు స్పందిస్తూ), హాజరయ్యాను. హాజరయ్యాను - నీకెవరూ భాగస్వాములు లేరు – హాజరయ్యాను. నిశ్చయంగా సకల ప్రశంసలు, సర్వానుగ్రహాలు మరియు సర్వాధికారాలూ నీకే చెందును. నీకెవరూ భాగస్వాములు లేరు.**

మస్జిద్ అల్ హరమ్ (కఅబహ్) లో ప్రవేశించేటప్పుడు కుడికాలు లోపలికి పెట్టి, ఇలా ఉచ్ఛరించాలి

بسم الله اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَ سَلِّم،
اللَّهُمَّ افْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِك

**బిస్మిల్లాహ్, అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ సల్లిమ్ - అల్లాహుమ్మ ఇఫ్తహ్ లీ అబ్వాబ రహ్మతిక**

**అల్లాహ్ పేరుతో (ప్రవేశిస్తున్నాను) - ఓ అల్లాహ్, ముహమ్మద్ పై దీవెనలు మరియు శాంతి పంపుగాక! ఓ అల్లాహ్, నీ కరుణా ద్వారాలను నా కొరకు తెరుచు.**

తవాఫ్ కొరకు నియ్యత్ చేసుకోవాలి. కఅబహ్ యొక్క హజ్రె అస్వద్ మూల నుండి తవాఫ్ ప్రారంభించాలి (నల్లటిరాయి)[1]. <u>పురుషులు మాత్రం</u> – <u>*ఇహ్రాం వస్త్రాన్ని కుడిభుజంపై నుండి తొలిగించి, చంక క్రిందుగా చుట్టుకుని, మొదటి మూడు ప్రదక్షిణలు వడివడిగా పూర్తిచేయాలి.*</u> ప్రతి తవాఫ్ ప్రదక్షిణ ప్రారంభించేటపుడు, తమ కుడి చేతితో హజ్రె అస్వద్ (నల్లటి రాయి)[2] వైపు సైగ చేస్తూ ఇలా ఉచ్ఛరించాలి – اللهُ أَكْبَر

అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు).

అలా కఅబహ్ చుట్టూ ఏడు ప్రదక్షిణలు పూర్తి చేయాలి[3] (మొదటి మూడింటిలో మాత్రమే పురుషులు కఅబహ్ చుట్టూ వడివడిగా నడవాలి (రమల్) మరియు కుడిభుజంపై నుండి ఇహ్రాం వస్త్రాన్ని తప్పించాలి (ఇద్తిబా). నాలుగో ప్రదక్షిణ నుండి మామూలుగా నడుస్తూ, ఇహ్రాం వస్త్రాన్ని మరలా కుడిభుజంపై కప్పుకుని మిగిలిన ప్రదక్షిణలు పూర్తి చేయాలి). తవాఫ్ సమయంలో ప్రత్యేకంగా ఫలానా దుఆయే చేయాలని లేదు. అయితే ప్రతి ప్రదక్షిణలోనూ, కఅబహ్ యొక్క రుకునుల్ యమానీ (యమన్ మూల) [4] మరియు హజ్రె అస్వద్ మూలల మధ్య ఈ దుఆ చేయాలి –

**{رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَ فِي الآخِرَةِ حَسَنَةً وَ قِنَا عَذَابَ النَّار}**

రబ్బనా ఆతినా పిద్దున్యా హసనతవ్ వఫిల్ ఆఖిరతి హసనతవ్ వఖినా అదాబన్నార్

**ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలో మంచిని ప్రసాదించు మరియు పరలోకంలోనూ మంచిని ప్రసాదించు. మరియు మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి కాపాడు!**

మఖామె ఇబ్రాహీం వద్దకు వెళుతూ ఇలా ఉచ్ఛరించాలి

**{وَاتَّخِذُوْا مِنْ مَّقَامِ إِبْرَاهِيْمَ مُصَلًّى}**



వత్తఖిదూ మిన్ మఖామి ఇబ్రాహీమ ముసల్లా [9 H]

**మఖామె ఇబ్రాహీం స్థానాన్ని నమాజు స్థానంగా చేసుకోండి.**

వీలయితే, మఖామె ఇబ్రాహీం వెనుక లేదా మస్జిద్ అల్ హరమ్ లో మీకు వీలయిన చోట, రెండు రకాతుల నమాజు చేయాలి; మొదటి రకాతులో సూరతుల్ కాఫిరూన్ మరియు రెండవ రకాతులో సూరతుల్ ఇఖ్లాస్ పఠించాలి. జమ్ జమ్ నీరు త్రాగాలి. తర్వాత హజ్రె అస్వద్ ను స్పర్శించి లేక దూరం నుండే దాని వైపు సైగ చేసి[2], ఇలా పలకాలి –

اللهُ أَكْبَر

అల్లాహు అక్బర్ (అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు).

సఫా గుట్ట నుండి సయీ మొదలుపెట్టాలి. ప్రతి సయీ నడక దాదాపుగా 1/2 కి.మీ. (= 0.31 మైళ్ళు). **మొత్తం ఏడు నడకలు కలిపితే దాదాపు** 3.5 కి.మీ (= 2.17 మైళ్ళు) అవుతాయి.




అస్సఫా గుట్ట క్రింద ఇలా పలకాలి –

**فَلاَ جُنَاحَ {إِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَآئِرِ اللَّهِ فَمَنْ حَجَّ الْبَيْتَ أَو اعْتَمَرَ بِهِمَا وَمَنْ تَطَوَّعَ خَيْراً فَإِنَّ اللهَ شَاكِرٌ عَلِيْم} عَلَيْهِ أَنْ يَطَّوَّفَ**

ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆఇరిల్లాహ్. ఫమన్ హజ్జల్ బైత అవితమర ఫలా జునాహ అలైహి ఐ యతవ్వఫ బిహిమా వ మన్ తతవ్వఅ ఖైరా. ఫఇన్నల్లాహ షాకిరున్ అలీమ్.

**నిశ్చయంగా! అస్సఫా మరియు మర్వాలు అల్లాహ్ యొక్క చిహ్నాలలోనివి. కాబట్టి వాటి మధ్య నడవటం వలన హజ్ లేదా ఉమ్రహ్ చేసే వారిపై ఎలాంటి పాపమూ లేదు. మరియు ఎవరైతే స్వచ్ఛందంగా మంచి చేస్తారో, నిశ్చయంగా అల్లాహ్ అలాంటి వారిని తప్పక గుర్తిస్తాడు, ఆయనన్నీ ఎరిగినవాడు.**

సఫా మరియు మర్వ గుట్టపైకెక్కిన ప్రతిసారీ, కఅబహ్ వైపు తిరిగి, ఇలా ఉచ్ఛరించాలి –

اَللهُ أَكْبَر، اَللهُ أَكْبَر، اَللهُ أَكْبَر
لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَه، لَهُ الْمُلْكُ وَ لَهُ الْحَمْدُ
يُحْيِي وَ يُمِيْتُ وَ هُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْر؛ لاَ إِلَهَ إِلاَّ اللهُ
وَحْدَهُ لاَ شَرِيْكَ لَه، أَنْجَزَ وَعْدَهُ
وَ نَصَرَ عَبْدَهُ وَ هَزَمَ الأَحْزَابَ وَ حْدَه

అల్లాహు అక్బర్ – అల్లాహు అక్బర్ – అల్లాహు అక్బర్ - లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు, లహుల్ ముల్కు, వ లహుల్ హమ్ దు, యుహ్యీ వ యుమీతు వ హువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ – లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు – అన్జజ వహ్దహు వ నసర అబ్దుహు వ హజమల్ అహ్జాబ వహ్దహు

**అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు, అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు, అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు.**

**ఆరాధింపబడే అర్హతలు గలవారెవ్వరూ లేరు – ఒక్క అల్లాహ్ తప్ప. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. సర్వాధికారాలు మరియు సకల ప్రశంసలు ఆయనకే చెందును. కేవలం ఆయన మాత్రమే జీవింపజేస్తాడు మరియు మరణింపజేస్తాడు. అన్నింటిపై ఆధిక్యత గల ఏకైకుడు ఆయనే. ఆరాధింపబడే అర్హతలు గలవారెవ్వరూ లేరు–ఒక్క అల్లాహ్ తప్ప. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. ఆయన తన వాగ్దానాన్ని పూర్తి చేసాడు మరియు తన దాసునికి సహాయం చేసాడు మరియు జట్టుగా దాడి చేసిన వారిని ఆయనే ఒంటరిగా ఓడించాడు.**

- ఇలా 3 సార్లు పలకాలి. మొదటి సారి మరియు రెండోసారి పలికిన తర్వాత మాత్రమే దుఆ చేయాలి. సఫా - మర్వాల మధ్య నడక సాగిస్తున్నపుడు ఇలా పఠించవచ్చు –

رَبِّ اغْفِرْ وَارْحَم، إِنَّكَ أَنْتَ الأَعَزُّ الأَكْرَم

రబ్బిగ్ఫిర్ వర్హమ్, ఇన్నక అంతల్ అఅజ్జుల్ అక్రమ్

ఓ నా ప్రభూ! నన్ను క్షమించు మరియు నాపై దయ చూపు నిశ్చయంగా నీవే అత్యంత సమర్ధుడివి, పరమ పవిత్రుడివి

అస్సఫా నుండి మర్వా వరకు నడక పూర్తిచేయాలి (అది ఒక సయీ ప్రదక్షిణంగా లెక్కించబడును), తర్వాత మర్వా నుండి అస్సఫా వరకు నడక పూర్తి చేయాలి (అది రెండో సయీ ప్రదక్షిణగా లెక్కించబడును). అలా ఏడు ప్రదక్షిణలు చేస్తూ, మర్వా వద్ద ఏడవ ప్రదక్షిణ పూర్తి చేయాలి. ఆకుపచ్చ లైట్ల మధ్య పురుషులు మాత్రం పరుగు పరుగున నడవాలి.

<u>పురుషులు</u>: తల వెంట్రుకలు పూర్తిగా తీసివేయటం ఉత్తమం. అలా చేయలేని పక్షంలో తలపై ఉన్న మొత్తం వెంట్రుకలను సమానంగా కత్తిరింపజేసుకోవాలి; <u>స్త్రీలు</u>: చేతి వ్రేలి మూడవ వంతుకు సమానంగా తల వెంట్రుకలు కత్తిరింప జేసుకోవాలి. ఇహ్రాం విడిచి వేయాలి. ఇహ్రాం నిబంధనలన్నీ పూర్తిగా తొలిగి పోతాయి. దుల్ హిజ్జహ్ 8వ తేదీ వరకు నిరీక్షించాలి.

### దుల్ హిజ్జహ్ 8వ తేదీ (యౌముత్తరవియ్యహ్)

ఫజర్ - దొహర్ ల మధ్య: ప్రశాంతంగా మీనా వైపు వెళ్ళటం ఇహ్రాం ధరించటం

ఈరోజు మరలా ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించాలి[5]; ఈసారి హజ్ కొరకు నియ్యత్ చేసుకుంటూ, ఇలా ఉచ్ఛరించాలి -

لَبَّيْكَ اللَّهُمَّ بِحَجّ

**లబ్బైక అల్లాహుమ్మ బి హజ్జ్**

**(నీ పిలుపుకు స్పందిస్తూ) హజ్ కొరకు హాజరయ్యాను ప్రభూ.**

**فَلاَ جُنَاحَ عَلَيْهِ أَنْ يَطَّوَّفَ بِهِمَا وَمَنْ تَطَوَّعَ خَيْراً فَإِنَّ اللَّهَ شَاكِرٌ عَلِيْم}**

ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆఇరిల్లాహ్. ఫమన్ హజ్జల్ బైత ఔవితమర ఫలా జునాహ అలైహి ఐ యతవ్వఫ బిహిమా. వ మన్ తతవ్వఅ ఖైరా. ఫఇన్నల్లాహ షాకిరున్, అలీమ్.

సఫా మరియు మర్వా గుట్టలపై ఎక్కిన ప్రతిసారీ కాబా వైపు తిరిగి ఇలా పలకాలి –

اَللّٰهُ أَكْبَر، اَللّٰهُ أَكْبَر، اَللّٰهُ أَكْبَر
لاَ إِلَهَ إِلاَّ اللّٰهُ وَحْدَهُ لاَ شَرِيْكَ لَه، لَهُ الْمُلْكُ وَ لَهُ الْحَمْدُ
يُحْيِي وَ يُمِيْتُ وَ هُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْر؛ لاَ إِلَهَ إِلاَّ اللّٰهُ
وَحْدَهُ لاَ شَرِيْكَ لَه، أَنْجَزَ وَعْدَهُ
وَ نَصَرَ عَبْدَهُ وَ هَزَمَ الأَحْزَابَ وَحْدَه

అల్లాహు అక్బర్ – అల్లాహు అక్బర్ – అల్లాహు అక్బర్ - లా ఇలాహ ఇల్లల్లాహు వధ్ధహు లా షరీక లహు, లహుల్ ముల్కు, వ లహుల్ హమ్ దు, యుహ్యీ వ యుమీతు వ హువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ – లా ఇలాహ ఇల్లల్లాహు వధ్ధహు లా షరీక లహు – అన్జజ వధ్ధహు వ నసర అబ్దుహు వ హజమల్ అహ్జాబ వధ్ధహు[9] J

- ఇలా 3 సార్లు పలకాలి. మొదటి సారి మరియు రెండోసారి పలికిన తర్వాత మాత్రమే దుఆ చేయాలి. సఫా - మర్వాల మధ్య నడక సాగిస్తున్నపుడు ఇలా పఠించవచ్చు –

رَبِّ اغْفِرْ وَارْحَم،
إِنَّكَ أَنْتَ الأَعَزُّ الأَكْرَم

రబ్బిగ్ఫిర్ వర్హమ్, ఇన్నక అంతల్ అఅజ్జుల్ అక్రమ్

ఓ నా ప్రభూ! నన్ను క్షమించు మరియు నాపై దయ చూపు నిశ్చయంగా నీవే అత్యంత శక్తిమంతుడివి, పరమ పవిత్రుడివి

అస్సఫా నుండి మర్వా వరకు నడక పూర్తిచేయాలి (అది ఒక సయీ ప్రదక్షిణంగా లెక్కించబడును), తర్వాత మర్వా నుండి అస్సఫా వరకు నడక పూర్తి చేయాలి (అది రెండో సయీ ప్రదక్షిణగా లెక్కించబడును). అలా ఏడు ప్రదక్షిణలు చేస్తూ, మర్వా వద్ద ఏడవ ప్రదక్షిణ పూర్తి చేయాలి. ఆకుపచ్చ లైట్ల మధ్య పురుషులు మాత్రం పరుగు పరుగున నడవాలి. సయీ పూర్తయిన పిదప, భార్యాభర్తల శారీరక కలయికతో పాటు ఇహ్రాం నిబంధనలన్నీ తొలిగిపోతాయి..

ముందుగా ఎడమ కాలు బయట పెట్టి, అల్ మస్జిద్ అల్ హరమ్ నుండి బయటికి వస్తూ, ఇలా పలకాలి –

اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَ سَلِّم،
اَللّٰهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِك

**అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ సల్లిమ్. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫధ్లిక**

**ఓ అల్లాహ్ ముహమ్మద్ పై దీవెనలు మరియు శాంతి పంపుగాక, ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నిన్ను నీ అనుగ్రహాల నుండి ప్రసాదించమని అడుగుతున్నాను.**

**దుల్ హజ్ 11వ మరియు 12వ తేదీలు (అయ్యాముత్తష్రీఖ్)**

**జమరాతులపై రాళ్ళు విసరటం కొరకు మీనాలో ఆగటం**



❸❷❶

జవాల్ (మిట్టమధ్యాహ్న సమయం) దాటిన తర్వాత నుండి సూర్యాస్తమయంలోగా మొత్తం మూడు జమరాతులపై ప్రతి రోజు 21 కంకర రాళ్ళు విసరాలి[11], ❸❷❶

మొదటి జమరాతైన జమరాతు అస్సుగ్రా వైపు తిరిగి, మక్కా మీ ఎడమ వైపు మరియు మీనా మీ కుడివైపు ఉండేటట్లుగా నిలుచుని ఇలా పలుకుతూ ఏడు కంకర రాళ్ళు విసరాలి –

اَللّٰهُ أَكْبَر

అల్లాహు అక్బర్ – అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు. (ప్రతి కంకర రాయి విసిరేటప్పుడు పలకాలి).

- మొదటి జమరాతుపై ❶ కంకర రాళ్ళు విసిరిన తర్వాత, ఖిబ్లా వైపు తిరిగి (మొదటి జమరాతు మీ కుడి చేతి వైపు ఉంటేటట్లుగా నిలుచొని), రెండు చేతులు పైకెత్తి, మీకు తోచిన దుఆలు చేసుకోవాలి. తర్వాత, ప్రశాంతంగా (మధ్యన ఉన్న) రెండవ జమరాతైన జమరాతుల్ వుస్తా ❷ వైపు తిరిగి, మక్కా మీ ఎడమ వైపు మరియు మీనా మీ కుడి వైపు ఉండేటట్లు నిలబడి, దానిపై ఏడు కంకర రాళ్ళను ఇలా పలుకుతూ విసరాలి – اَللّٰهُ أَكْبَر

అల్లాహు అక్బర్ – అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు. (ప్రతి కంకర రాయి విసిరేటప్పుడు పలకాలి).

రెండవ జమరాతులపై కంకర రాళ్ళు విసిరిన తర్వాత, ఖిబ్లా వైపు తిరిగి (రెండవ జమరాతు మీ కుడివైపు ఉండేటట్లు నిలుచొని), రెండు చేతులూ పైకెత్తి, మీకు తోచిన దుఆలు చేసుకోవాలి. తర్వాత ప్రశాంతంగా మూడవ జమరాతు ❸ వైపు సాగాలి. మూడవ జమరాతైన జమరాతుల్ అఖబహ్ వైపు తిరిగి, మక్కా మీ ఎడమ వైపు మరియు మీనా మీ కుడి వైపు ఉండేటట్లు నిలుచొని, ఏడు కంకర రాళ్ళను ఇలా పలుకుతూ దానిపై విసరాలి – اَللّٰهُ أَكْبَر

అల్లాహు అక్బ – అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు. (ప్రతి కంకర రాయి విసిరేటపుడు, ఇలా పలకాలి).

చివరి జమరాతుపై కంకర రాళ్ళు విసిరిన తర్వాత, దుఆ చేయకనే ముందుకు సాగిపోవాలి. 12వ తేదీన[12] చిట్టచివరిగా కంకర రాళ్ళు విసిరిన తర్వాత, ప్రశాంతంగా మీనా వదిలి మక్కా వైపు సాగిపోవాలి. మక్కా వదిలి పెట్టే ముందు, హజ్ యొక్క చిట్ట చివరి ఆచరణగా, తవాఫ్ అల్ విదాఅ (వీడ్కోలు తవాఫ్) చేయాలి.

**తవాఫ్ అల్ విదాఅ (వీడ్కోలు తవాఫ్)**[8] 

కుడికాలు లోపలికి పెట్టి, అల్ మస్జిద్ అల్ హరమ్ లోపలికి ప్రవేశిస్తూ, ఇలా పలకాలి -

بسم الله اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَ سَلِّم،
اَللّٰهُمَّ افْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِك

**బిస్మిల్లాహ్, అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ సల్లిమ్ - అల్లాహుమ్మ ఇఫ్తహ్ లీ అబ్వాబ రహ్మతిక**

**అల్లాహ్ పేరుతో (ప్రవేశిస్తున్నాను) - ఓ అల్లాహ్, ముహమ్మద్ పై దీనెనలు మరియు శాంతి పంపుగాక! ఓ అల్లాహ్, నీ కరుణా ద్వారాలను నా కొరకు తెరుచు.**

ఇహ్రాం అవసరం లేదు. హజ్రె అస్వద్[1] నుండి ప్రారంభించాలి. ప్రతి ప్రదక్షిణ ఆరంభంలో, హజ్రె అస్వద్ (నల్లటిరాయి)[2] వైపు కుడిచేయి చూపుతూ ఇలా పలకాలి –

اَللّٰهُ أَكْبَر

అల్లాహు అక్బర్ (**అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు**).

మామూలు స్పీడుతో నడుస్తూ, కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు[3] పూర్తి చేయాలి. ప్రతి ప్రదక్షిణలో, యమానీ మూల[4] (అర్రుకునుల్ యమానీ)[4] మరియు హజ్రె అస్వద్ ల మధ్య ఇలా పఠించాలి –

**{رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَ فِي الآخِرَةِ حَسَنَةً
وَ قِنَا عَذَابَ النَّار}**

రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతవ్
వ ఫిల్ ఆఖిరతి హసనతవ్ వఖినీ అదాబన్నార్

తర్వాత మఖామె ఇబ్రాహీం వెనుకకు వెళ్ళి ఇలా పలకాలి –

**{وَاتَّخِذُوْا مِنْ مَّقَامِ إِبْرَاهِيْمَ مُصَلًّى}**



వత్తఖిదూ మిమ్మాఖామి ఇబ్రాహీమ ముసల్లా ఒకవేళ సాధ్యమైతే మఖామె ఇబ్రాహీం వెనుక లేదా మస్జిదె హరమ్ లో ఎక్కడైనా రెండు రకాతుల నమాజు చేయాలి; మొదటి రకాతులో సూరతుల్ కాఫిరూన్ మరియు రెండవ రకాతులో సూరతుల్ ఇఖ్లాస్ పఠించాలి. తర్వాత జమ్ జమ్ నీరు త్రాగాలి. హజ్రె అస్వద్ వద్దకు వచ్చి, చివరిసారిగా[2] దాని వైపు కుడి చేయి చూపుతూ ఇలా పలకాలి —

بسم الله اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَ سَلِّم،
اَللّٰهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِك

**అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ సల్లిమ్. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫధ్లిక**

**పాదసూచనలు**

1 ఒకవేళ అవకాశం లభిస్తే, హజ్రె అస్వద్ మరియు కాబా ద్వారానికి మధ్యభాగాన కాబా గృహానికి తమ ఛాతీని, ముఖాన్ని మరియు రెండు చేతులను ఆన్చి, దుఆ చేసుకోవాలి.

2 ఒకవేళ అవకాశం లభిస్తే, కుడిచేత్తో హజ్రె అస్వద్ ను స్పర్శించాలి మరియు దానిని ముద్దాడాలి – అలా చేయటం ఉత్తమం. ఒకవేళ అలా కుదరకపోతే, కుడిచేత్తో దానిని స్పర్శించి, కుడి చేతిని ముద్దాడాలి; ఒకవేళ అలా చేయటం కూడా కుదరకపోతే, దూరం నుంచే దాని వైపు కుడి చేత్తో సైగ చేయాలి.

3 కాబా చుట్టూ తవాఫ్ చేసేటప్పుడు యమానీ మూల మరియు హజ్రె అస్వద్ ల మధ్య పఠించవలసిన దుఆ తప్ప, వేరే ప్రత్యేకంగా చేయవలసిన దుఆ ఏదీ లేదు. కాబట్టి, తవాఫ్ లో ఖుర్ఆన్ పఠించవచ్చు లేదా మీకు ఇష్టమైన దుఆలు చేసుకోవచ్చు.

4 ఒకవేళ అవకాశం లభిస్తే, ప్రతి ప్రదక్షిణలోనూ రుకునుల్ యమానీని కుడి చేత్తో స్పర్శించండి (కానీ ముద్దు పెట్టుకోవద్దు) - ఇలా చేయటం ఉత్తమం. ఒకవేళ అలా చేయలేకపోతే, దాని వైపు ఎలాంటి సైగ చేయవద్దు.

5 మీరు నివాసమున్న స్థానం నుండి – అది హోటల్ అయినా, ఇల్లు అయినా.

6 దొహర్, అస్ర్ మరియు ఇషాల ఫర్ద్ నమాజులు ఖస్ర్ చేసి రెండు రకాతులు మాత్రమే చేయాలి. మగ్రిబ్ లోని రకాతులు తగ్గించరాదు. అది మూడు రకాతులుగానే ఉంటుంది. ఇషా నమాజు తర్వాత విత్ర్ నమాజు చేయాలి.

7 అరఫహ్ కు దగ్గరలోని స్థానం – ఇపుడు అక్కడ ఒక మస్జిద్ ఉంది. ఒకవేళ అలా చేయలేక పోతే, తిన్నగా అరఫహ్ కు చేరుకుని దొహర్ మరియు అస్ర్ నమాజులు చేయాలి.

8 ఒకవేళ 10వ తేదీన తవాఫ్ అల్ జియారహ్ (తవాఫ్ అల్ ఇఫాదహ్) చేయలేక పోతే, దానిని ఇపుడు పూర్తి చేయవచ్చు. *బహిష్టు లేదా పురుటి రక్తస్రావం ఉన్న స్త్రీలకు ఈ తవాఫ్ కొరకు మరిన్ని అదనపు రోజులున్నాయి.

9 తెలుగు అనువాదం కొరకు 1వ పేజీ చూడండి.

10 ముహస్సర్ లోయను త్వరత్వరగా దాటాలి.

11 మీనాలో కూడా మీరు కంకర రాళ్ళు ఏరుకోవచ్చు. 10వ తేదీన మీకు కేవలం 7 కంకర రాళ్ళు మాత్రమే అవసరం అవుతాయి. ఆ తర్వాత 42 కంకర రాళ్ళు (మొత్తం 49). ఒకవేళ మీరు 13వ తేదీన కూడా మీనాలో ఉండదలిస్తే, అదనంగా మీకు మరో 21 కంకర రాళ్ళు అవసరం అవుతాయి (మొత్తం 70). వాటి పరిమాణం సెనగ గింజ కంటే పెద్దగా ఉండకూడదు. (దాదాపు 1 సెంటీ మీటరు అంటే 0.39 అంగుళాలు).

12 దుల్ హజ్ 12వ తేదీన కూడా తవాఫ్ అల్ విదా చేసుకోవచ్చు. (అయితే సూర్యాస్తమయం కంటే ముందే మీనా వదల వలసి ఉంటుంది), 13వ తేదీన కూడా కంకర రాళ్ళు విసరే అవకాశాన్ని (తప్పని సరి అని చెప్పటంలేదు) కోల్పోతారు.

**మరచిపోవద్దు:** ♦ **అప్పులన్నీ చెల్లించటం.** ♦ **తప్పులు సరిదిద్దుకోవటం.** ♦ **వీలునామా వ్రాయటం**


మరిన్ని కాపీల కొరకు:
The Islamic Bulletin,
PO Box 410186, SF,
CA 94141-0186 USA
♦E-Mail: info@islamicbulletin.org

Web: www.islamicbulletin.org ♦Hajj ♦Telugu

**తెలుగు** – Telugu - **تلغو**

**رقم اذن بطبع ٥٢٠٩م/ج في ٣٠ / ١٢ / ١٤٣١**